భూమిక.

మేము పెద్దాపురసంస్థానచరిత్ర సాధనములకొఱకు మద్రాసులోని ప్రాచ్యలిఖిత పుస్తకభాండారములోని స్థానికచరిత్రములను వెదకుచుండగ మాకీకైఫీను దొరకినది. ఇట్టికైఫీయతు లాసంపుటములలో వేలకొలది గలవు. ఇందలి యంశములన్నియు యథార్థములుగాక చాలవఱకు కల్పనలే యయినను ఆంధ్రగ్రంథపాఠకులకు చదువుట కింపుగ నుండునేమో యని ఆకైఫీను ఉన్నది ఉన్నట్టుగా ప్రకటించితిమి. కొన్నికొన్ని వాక్యములు బొత్తుగ నసందర్భముగ నుంట సందర్భోచితముగ దిద్దితిమే గాని ఏవిధమయిన మార్పులును చేయలేదు. మార్పులు చేయకుండ నిటులనే, ముద్రించినయెడల న్యాయముగ నుండునో లేదో పాఠకులు నిర్ణయింపవలెను!

ఈసంపుటము లన్నియు కర్నల్ మెకాంజీదొరగారి నిరంతరపరిశ్రమవలన వారి తాబేదార్లగు కావలి బోరయ్యగారు, వారి కుటుంబీకులు వ్రాసినటుల గాన్పించుచున్నది.

ఈసంపుటములు మనపూర్వుల కృత్రిమరహిత విశ్వాసమును, కొంతవఱకు ఆంధ్రభాషాపరిణామమును, ఆంధ్రదేశములోని వివిధభాగముల చారిత్రసాధనములను వెల్లడింపగలవని మాయభిప్రాయము.

ఇవి సందర్భోచితముగ ఆంధ్రసాహిత్యపరిషత్తువారు ప్రకటించిన మహోపకారము కాగలదని తలచుచున్నారము.

వి. ఆర్. జగపతివర్మ
గ్రంథసంపాదకుడు.

కైఫీయ్యతుమౌంజే, చామర్లకోట, భీమవరం తాలూకా

పిఠాపురం మౌంజే, మజుకూరు కులకర్ణి వద్దిపర్తి నీలాచలం

నగయిరావారు చెప్పినసంగతులు.

జంబూద్వీపమున దక్షిణవారాశిసమీపమునను త్రిలింగ మధ్యస్థమైవుండే ఆం దేశంలోను వేంగీమండలమునందు అఖండగౌతమీకి పూర్వభాగమునందు నాల్గుఆమ దూరమునను పూర్వమువ ఈశ్వరపుత్రుడైన కుమారస్వామి తపస్సుచేస్తూవున్న స్థ ంటి వనంకలదు. అది కుమారవనం అని ప్రసిద్ధికలదు. తరువాతను యీఆశ్రమమునకు పూర్వభాగమునందు వకనదికలదు. అది కుమారనది అనిపేరు. అక్కడ సామీప్యము గోనే వకదివ్యోదకము గలిగిన సరోవరముకలదు. అది కుమారసరస్సు అని ప్రసిద్ధి లదు. ఇందుకు ఉత్తరంవైపున సామీప్యములోనే ఒక నిమ్నప్రదేశమునందు సర్వదా అతినిర్మలమైన మధురోదకము కలిగియుండుటవల్లను, పూర్వమునందు ఆతీర్థమందు ందరుమునులు స్నానముచేస్తూ నిత్యకర్మలుతీర్చుకోవడముచేతను అది మునులతీర్థము, మహాత్మ్యమని ప్రతిష్ఠితమైనది. మండ నారాయణస్వామికలరు. ఇది బహుపురాతనమని వాడుక అయియుండేది. ఈప్రకారం వుండగాను ఈశ్వరుడు త్రిపురపురాలు సంహారం చేసిన సమయమందు త్రిపురాలయందలి రాక్షసులయొక్క ప్రాణలింగము భిన్నమై అయిదుఖండములు భూమియందుపడినవి. అవి యేవి అంటే అమరారామ, క్షీరారామ, దాక్షారామ, కుమారారామ, సోమారామ, యీప్రకారము అయిదు స్థలాలయందు పడినలింగములు యిందుప్రతిష్ఠమై అందులమహాత్మ్యము విశేషముగా కాశీఖండములో చెప్పబడుచున్నది. తరువాతను చాళుక్యభీమమహారాజు, కుమారారామ భీమేశ్వరుని యందు మహాభక్తి తాత్పర్యముచేతను సమస్తవిధభోగములు గడిపిస్తూవుండెను. మరిన్ని భీమేశ్వరుని స్థలమందున్ను దాక్షారామస్థలమందున్ను యేనూరేసి శిలాస్తంభాలతో మంటపములుకట్టించినాడు! కుమారారామ స్థలమందు కట్టించినపట్నము చాళుక్యభీమ నగరమనేవాడుక గలిగియుండెను. (అదియే యిప్పటి చామర్లకోట భీమవరము) ఆవ

ట్నంలో భీమమహారాజు మహల్లుకట్టించివుండిరి. ఆపట్నానకు తూర్పు పశ్చిమ ఉత్తర దక్షిణవైపులను నాలుగువాకళ్ళు కలిగియుండెను.

తరువాతను కీర్తిపురమనే పట్నానకు రాజైనఘనంటి యింద్రసేనుడు అనే రాజు చతుర్థాన్వయుడు. అవంశమునందు కీర్తివర్మ అనే రాజు పుట్టెను. ఆయనవంశమందు మల్లవర్మ పుట్టెను. ఆయనకు రణదుర్జయుడైన కుమారుడు కీర్తివర్మ రాజుపుట్టెను. ఆయనపాలన యీ వేంగీదేశమందలి చాళుక్యనగరమనేపట్నానకు నాలుగువాకిళ్ళకు పశ్చిమపుదరవాజాలో మారడు అనేవాడున్ను దక్షిణపుదరవాజాలో పోతడు అనేవాడును ఉత్తరపుదరవాజాలో పుల్లడు అనేవాడున్ను యీప్రకారంగాను దేవిడీలలోని నాయకులువుండేవారట. కళింగదేశ గంగురాజుగారు యేలేటప్పుడు వేములవాడ భీమకవి అనే కవీశ్వరుడు పశ్చిమరాజ్యమునుంచి వచ్చి పడమటిదరవాజాలోనుంచి చాళుక్య భీమనగరములో ప్రవేశించబోతే ఆదరవాజా కావలికానేమండడు అనేవాడు ఆయన సత్తువ యెరుగలేనివాడై ఆయనను పట్నములోనికి వెళ్లకుండా అడ్డగించి నిలిపినవాడాయెనట. అంతట భీమకవిగారికి కోపమువచ్చి తిట్టినారట ఏమనియంటే.

కం. కొండికల భీమవరమట
గుండాగొయ్యలను గూడి ఘూకములచే
బండాయె భీమనగరము
మండడు రాకుండగట్టె మడిశెం గిడిచెన్.

అని యీప్రకారము తిట్టినంతమాత్రానే ఆయన మహాదేవవరప్రసాదిగనుక ఆదేవిడీ కావలికానే మండడు అనేవాడు తక్షణమందే మృతిపొందినాడు. మరికొద్ది దినములలోగానే చాళుక్య భీమనగరమున్ను ప్రజలకు జయప్రదంకాక దినే దినే ప్రజహరించిపోవడంచేతను పట్నముపాడుఅయినది.

తరువాతను పైనివ్రాసిన కీర్తివర్మ అనేరాజుకు మల్లవర్మ అనేకుమారుడు కలిగి ఆయన అంగ, కళింగ, వంగ, మధుర, ఆంధ్ర, పులింద, కుంతల, కేరళ, గౌడ, పాండ్య, మరాట, లాట, కటక రాజులను జయించి ద్వనధపురమనే పట్నానకు రాజైనాడు. ఈయనకు బరియవర్మ అనే కుమారుడుకలిగెను.

ఆయనకు మల్లమహీపతి అనే రాజుపుట్టెను. యీయనకు కువియవర్మ అనే కుమారుడుపుట్టెను. యీయన్ను యొక్క యుద్ధభూమిని పొందినమువంటి శత్రురాజులను దేవతా స్త్రీలతో సంతోషముగా విహరిస్తుండేలాగున చేస్తూవచ్చినాడను!

అంతట చాళుక్య వంశ భూషణుడైనటువంటి విమలాదిత్యదేవమహారాజు యీ పైనవ్రాసిన్ని కుడియవర్మ అనే రాజుయొక్క సహాయంవల్లనుండి యుద్ధభూములను జయములనుపొందినవాడై కుడియవర్మకు గరుడవెక్యం యిచ్చినవాడాయెను. యీకుడియవర్మ అనేరాజు వేంగీదేశము పాలన చేస్తూవుండెను.

విమలాదిత్యమహారాజుకు రాజరాజుఅనే కుమారుడు కలిగి ఆయన సమస్తమైన రాజ్యభారమువహించి సమస్తమయిన రాజశ్రేష్ఠులచేతన్ను ఆశ్రయించబడ్డవాడయి సూర్యవంశపు రాజేంద్రుడనే రాజుయొక్కకన్యక అంమాంబయనే ఆయమ్మను వివాహంఅయినాడు. ఆయనకు కుళోత్తుంగ చోళరాజుఅనే కుమారుడు పుట్టినాడు. యీయనయే వీరచోళమహారాజు ! సమస్తమైనభూమిన్ని పరిపాలనచేస్తూవుండే తనకుమారుడైన వీరచోళమహారాజుకు (రాజరాజు) వేంగీదేశమును యిచ్చెను. అయినప్పటికిన్ని పైనవ్రాసిన కుడియవర్మఅనే ఆయనకుమారుడు యర్రభూపాలుడు అనే ఆయనతండ్రి వల్ల పూర్వబద్ధమువంటి వేంగీదేశముయొక్క రాజ్యభారము వహించి పాలించెను. ఆయనకు హరింపబడ్డమువంటి శత్రురాజులు కలిగినటువంటి అన్నిరాజుఅనే కుమార్డు కలిగెను. యీఅన్నిరాజుకు 5 గురు కుమాళ్లు. వారు స్వభుజాబలముచేత పొందినటువంటి రాజ్యభారములు కలిగినవారు. వెదురురాజు, గండరాజు, గొంకరాజు, మల్లరాజు, పండరాజు, యీప్రకారము 5 గురు కుమాళ్లు కలిగిరి—వారిలో గొంకక్షితిపాలుడు వేంగిదేశమును పరిపాలనచేస్తూ కుళోత్తుంగచోళమహారాజుకుమారుడైన వీరచోళుని ఆజ్ఞ ధరించివుండిన్ని అంతకుమిక్కిలిగా ప్రకాశించెను. యీగొంకరాజు అన్నఅయిన గండరాజుకుమారుడు వెదురురాజు అనే ఆయన పాండ్యదేశమును జయించినందువల్లను యీయనకు వీరచోళమహారాజు పాండ్యదేశాన్కు రాజుగా సింహాసనాధిపతిని చేసినాడు. వీరచోళమహారాజుయొక్క ఆజ్ఞనుధరించిన యీగొంకక్షితిపాలునికి చోళరాజుఅనే కుమారుడు కలిగినాడు. యీయన్ను వీరచోళమహారాజు పుత్రప్రాయుడుగాభావించి దయచే ఆచోళునికి పదహారువేల వేంగీదేశాలు యిచ్చినాడు యీచోళరాజు భార్యాపేరు గుండాంబిక. వీరికి గొంకరాజు అనే కుమారుడు కలిగినాడు. ఆయనభార్య సబ్బాంబిక. వీరికి వీరరాజేంద్రచోళుడు అనే కుమారుడు కలిగినాడు. యీయన భీమవరం దక్షరామస్థలయందు కనకమకరతోరణములున్ను సువర్ణమయమైన శిలాధ్వజ స్తంభములున్ను చేయించి భీమేశ్వరునకు ప్రీతిగానిలిపి

నారు. యీయన్నభార్యా అంకాంబిక వీర్కి గొంకభూపాలుడు అనే రాజుపుట్టెను. యీయన్నభార్య జాయాంబిక ఆయమ్మయందు గొంకభూపాలునికి పృథ్వీశ్వర మహారాజు పుట్టెను. యీయన్న తల్లియైన జాయాంబికా శ్రీపిఠాపురమున శ్రీకుంతీమాధవదేవర కున్ను శ్రీలక్ష్మీదేవి అమ్మవారికిన్ని ఆలయములున్ను గోపుర ప్రాకారాదులున్ను కట్టిం చింది. ఆదేవరకు హరవిల్యర్చనార్థం, నృత్యగీత్య వాయిద్యాది వివిధభోగార్థమున్ను పోలునాటిలోని నవఖండవాడ అనేవూరు గృహారామ క్షేత్రసహితముగా నవఖండము లున్ను (A D 1187) శకవర్షంబులు ౧౧౦౯ మేషసంక్రాంతి నిమిత్తమున యిచ్చి శ్రీకుంతీమాధవుల ఆలయములోని శిలాశాసనము వ్రాయించినారు. ఆశాసనము మీదనే గొంకభూపాలుని కొమారుడు శ్రీపృథ్వీశ్వరదేవ మహారాజు ప్రోలునాటిలో నిది నవఖండ్రవాడగ్రామములో శ్రీకుంతీమాధవదేవరకు తనతల్లిగారైన జాయాంబికా యిచ్చినప్రకారము తామున్ను యిస్తిమిఅని వ్రాసియున్నది. ఆశాసనములో చాంద్రి మానసం॥రం వ్రాసివుండలేదుగాని ఆశకమునకు ప్లవంగసంవత్సరం అవుతున్నది. యిది వక్క శ్రీమత్కుమారరామ చాళుక్యభీమేశ్వరునికి నడుస్తూవున్నావసతులు స్వామి వాహనము మోసే బోయీలకు గ్రాసములక్కాను బోయినపూడి అనేగ్రామము అను భవము వస్తూయుండెనట దేవాలయముపైన గృధ్రవాయసాది పక్షులు నిలువకుండా జాగ్రతగా వుండలతో వాట్లను లేవగొట్టేవాళ్లకు వుండుమూరు అనేది యిచ్చిరి. ఇక్కడకు క్రోసెడుదూరమున వున్నది. ఆగ్రామమున గుమస్తావుండెనట! ద్వారములవద్ద కాపు లువుండేవాళ్లకు గ్రాసములకుగాను యిక్కడకు క్రోసెడుదూరమున వున్న కాపవరం గ్రామం నడుస్తూవుండెనట! దేవుని సన్నిధానమందు శంఖులు పూరించే జంగాలక్కు భీమవరంలో ఒకదొడ్డిపొలం నడుస్తూవుండేదట! అది జంగాలుదొడ్డి అనేపేరు వాడుక అయ్యినది! తరువాతను గజపతిరాజులు కపిలేశ్వర గజపతిమహారాజులు కటకపుర రాజ ధానిక్కి సింహాసనాధీశ్వరులై వుండి కళింగ ఆంధ్రదేశములున్ను యేలినారు. అప్పుడు కుమారరామచాళుక్యభీమేశ్వరునికి సమస్తవిధభోగములున్ను జరిగిస్తూవుండిరి. అంతట కొండవీటిరెడ్లు కాటమరెడ్డి అనేకాపులు ప్రభులై వేంగీదేశములోపరియంతము ధోర తనముల్కు బాహ్యులైయుండిరి. ఆతనికుమారుడు మారారెడ్డి యీయన్నకొమారుడు కాటమరెడ్డి ఆయన్నకుమారుడు వేమారెడ్డిగారు. యిందుకు శిలాశాసనస్థమై వుండే శ్లోకము—

శ్లో. సప్తా కాటయ శౌరేః పౌత్రో ప్రమారస్య
కాటువిభునః జయతి వేమా భూపాలః.

అని వ్రాసి వుంటూ వచ్చినది. యీ వేమారెడ్డి వేంగిదేశము ప్రభుత్వం చేసినట్టి శిలా శాసనమువల్లను తోస్తువున్నది. యీ వేమారెడ్డిగారు శాలివాహన శక (A D 1404) వర్షంబులు ౧౩౨౬ అగు నేటి తారణ సం॥ర పుష్య బ ౧౦ గురువారమునాటి మకర సంక్రాంతి పుణ్యకాలమునందున తనకులస్వామి అయిన కొమరగిరి రెడ్డిగారికి సుకృతం అవునట్టిగాను యీ చాళుక్యభీమనగరమునకు పశ్చిమం మూడు ఆమడదూరానవున్న మధురపూడి అనే గ్రామమునకు కొమరగిరిరెడ్డిగారి పురము నే నామం వుంచి అది అగ్రహార ముగాను శ్రీ వేదాద్రి నరసింహులు అనగా (కోరుకొండ నరసింహస్వామికి) ఆచంద్రార్కస్థాయిగా నడపవలెనని ధారపోసి సమర్పణచేసినారు. యిందుకు శిలాశాసనము ఇప్పటను పిఠాపురం తాలూకాలో వుంచే మధురపూడి గ్రామానికి దక్షిణం చెరువులో తటస్థన పాతివున్నది. (A D 1114) శాలివాహన శకవర్షము లు ౧౦౩౬ అగు నేటి జయనామ సం॥ర మాఘ 5 గురువారం శ్రీమత్కుమారారామభీమేశ్వర మహాదేవరకు కొమ్మనాను అతని తమ్ముడు పోలునున్ను తమతల్లిదండ్రులకున్ను సుకృతమవునట్టుగాను కిందినిలువు మండడి నందిన్ని ఘంటాను మింటగట్టించి తోరణకంభాలు చేసి సమర్పించి నాడు. యిందుకు శిలాశాసనము భీమవరములో భీమేశ్వరుని ఆలయం వుత్తరద్వారం యెదుట స్తంభానుకు వ్రాసివున్నది.

యీ కాటమరెడ్డి వేమారెడ్డిగారికి కొమరగిరిరెడ్డి అనే కొమారుడు కలిగినాడు, కాటమరెడ్డి వేమారెడ్డిగారు వేంగిదేశ ప్రభుత్వం చేస్తూవుండగాను వారి ఆజ్ఞాపాలకు డైన కడియము మాచివారయుడు అనే అతను చాళుక్యభీమవరమునందు తనకు స్వామి యైన వేమారెడ్డిగారికిన్ని వారి దేవులకున్ను వేమారెడ్డిగారి కొమారుడైన కొమరగిరిరెడ్డి గారికిన్ని వారిదేవులకున్ను నక్షయసుకృత మవునట్టుగాను, ఆముక్కుమారారామ చాళుక్యభీమేశ్వరుని ఆలయము ప్రాకారములోను స్వామికి కళ్యాణమంటపము కట్టించి నాడు. (A D 1422) శాలివాహనశకవర్షంబులు ౧౩౪౪ నేటి శుభకృతు సం॥ర పుష్య శు ౧౫ ఆదివారమునాడు మంత్రిప్రగడ సూరన్నగారు శ్రీమత్కుమారారామ చాళుక్యభీమేశ్వరదేవర వగరి ప్రదక్షిణావరణమునకు తూర్పు కిందివాకిటను శిలాస్తంభము తో, మంటపము కట్టించినారు. ఆ స్తంభముపైన నే శాసనము వ్రాయించినారు.

(A D I424) శకవర్షంబులు ౧౩౪౬ అగు నేటి క్రోధి సం॥నునందున చతుర్థాన్వయ యోద్ధైనషు ంటి దేవరయ కొమారుడు పోలసింగం అనేతయన శ్రీకుమారారామ చాళుక్యభీమేశ్వరుని నగరున కళ్యాణమంటపశేఖరమూర్తిని చేయించి ప్రతిష్ట చేయించి బంగారు మొలంపూచేసిన ఘంట, కంచుదీపపుగంభము, యింతమట్టునున్న, దీపారాధనకు నెయ్యినిమిత్తం గోవులున్ను, పట్టుచీర, పళ్లెమును, యింతపట్టున్ను ఆచంద్రార్కస్థాయిగా ధర్మము నడపంగలందులకు గాను యిచ్చినాడు. గర్భగుడికి ఆగ్నేయభాగం చేదా స్తంభాన్కు శాసనం వ్రాయించినాడు. (A D 424) శాలివాహనశకవర్షంబులు ౧౩౪౬ అగు నేటి క్రోధి సం॥ కార్తీక శు ౧౫ లు మంత్రిప్రగడ సూరన్నగారు శ్రీకుమారారామచాళుక్యభీమేశ్వరుల నగరి తూర్పువాకిటను పైయంతస్తున రెమినిమిద శిలాస్తంభముల మంటపము కట్టించినాడు. ఆఅంతస్తున శిలాస్తంభమున్నకు శాసనము వ్రాయించినారు. మరిన్ని శ్రీభీమేశ్వరునికి వుద్యానాలనున్ను సమర్పించినాడు. (AD 1424) శాలివాహనశకవరుషములు ౧౩౪౬ అగు నేటి క్రోధి సం॥ర మార్గశిర బ ౫ సోమవారంనాడు చిత్రప్రభీమన్న మల్లన్న ప్రభయులున్ను శ్రీభీమేశ్వరస్వామి వుపహారమునకు కాలోచితమూల్యం స్వామి నగరికియిచ్చి బియ్యం, సారచెరువులో పల పండుమున్ను, కంచుపళ్లెమున్ను, కుడుములున్ను దీపహారతిరాలమీద చమురు పాలు సెరుగుకుగాను మొదవున్ను యింతపట్టున్ను సమర్పణచేసి స్వామినగరికి వలయంవున్న చేదాస్తంభాన్కు శాసనం వ్రాయించినారు. (AD 1426) శాలివాహనశకవరషంబులు ౧౩౪౮ అగు నేటి పరాభవ సం॥ర మాఘ బ ౧౧ గురువారమున మంత్రిప్రగడ సూరన్నగారు శ్రీభీమేశ్వరస్వామి నగరిలో ఆగ్నేయమూలస్థానమందున అనులనీలశిల చేత గౌరీవిగ్రహం జేయించి ప్రతిష్టచేయించి ఆలయంయెదుటనే చేదారాతి స్తంభాన్కు శాసనము వ్రాయించినారు. (AD 1428) శకవరషంబులు ౧౩౫౦ అగు నేటికీలక సం॥రం ఆశ్వయుజ శు ౧౫ గురువారం సోమగ్రహణ పుణ్యకాలమునందున భీమేశ్వరస్వామికి పూజచేసే విశ్వేశ్వర గురువులు తమకు అక్షయసుకృత మవునట్టుగాను భీమేశ్వర స్వామి ప్రాకారములోని మూలస్థానము సిద్ధేశ్వరునికి సువర్ణధేనువును పాత్రోపకరణాల్కు స్వామి చండారాన్కు కాలోచితమూల్యము సమర్పణ జేయించి స్వామి ఆలయానికి ఆగ్నేయభాగమందు అటుకులమండపముయొక్క స్తంభాన్కు శాసనము వ్రాయించినారు. అప్పుడు కాటమరెడ్డి వేమారెడ్డిగారు కొమరగిరిరెడ్డిగారున్ను ఆంధ్ర

దేశంలోను యెక్కడ యెక్కడ కొండలపైన దుర్గములున్న అనేకముగా ప్రాకారకోటలున్న కట్టించినవారు గిన్ని చాళుక్యభీమవరమ్ము ఉత్తరం భాగమునందున. పావు కోసెడు దూరమునను కోటకట్టించేనిమిత్తమై బునాదిమట్టి తవ్వించగాను పూర్వమందు చాళుక్యభీమనగరము బాగా యున్నప్పుడు యీస్థలమందున పల్లవరాజులు ప్రతిష్ట చేసిన మహిషాసురమర్దనిఅనే శక్తివిగ్రహం దొరకినది. యిటీవల భీమనగరం పాడు అయినది.

ఆ దేవ్యం పూజాపునస్కారము పరామరిశలేక మన్ను చేత కప్పబడివున్నది. వేమారెడ్డి కొమరగిరి రెడ్డిగార్లు కోటకు ప్రాకారనిమిత్తము నేల తొవ్వించినప్పుడు ఆమహిషాసురమర్దని అనే ప్రతిమే శిలారూపకమైనది కానుపించినందున ఆశిలావిగ్రహము వెలపల్లి తీసి ఆస్థలమందు కోట కట్టించి ఆకోటకు దక్షిణభాగమునందు చెరువు తవ్వించి ఆ మహిషాసురమర్దని విగ్రహమును శ్యామలాదేవి అనే నామం నిష్కర్ష చేసి ఆ చెరువు సమీపమునను ఆలయం నిర్మాణం చేయించి అక్కడ ప్రతిష్ట చేయించినారు. ఆకోటకు దక్షిణభాగమునందు గ్రామం నిర్మాణం చేయించి అందుకు శ్యామలకోటఅని నామధేయం చేసినారు. యిందుకు దక్షిణం భాగమునందువున్న మనుతీర్థంఅనే స్థలంలో చెరువు త్రవ్వించినారు. (AD 1434) శాలివాహన శకవరుషంబులు ౧౩౫౬ అగు నేటి ఆనంద సం॥ర పుష్య బ ౧౩ బుధవారంనాడు వుత్తరాయణ మకరసంక్రాంతి నిమిత్తమునను శ్రీమత్కుమారరామచాళుక్య భీమేశ్వరదేవరకు అల్లాడు భూపాలుని కొమారుడు వేమారెడ్డిగారి దేవులు జయమల్ల, నాగమ్మ గార్లు తమకు నక్షయసుకృతమౌనట్లుగాను వీరారెడ్డిగారి ఆవతి క్రిందను సమీపాన కుమారనది పశ్చిమాన నానాతోయాలపుష్పలఫలవృక్షాలతోట పట్టాడ ఇ కె క్రయముగొని తోటబంటు జీతానుకున్న భీమేశ్వరుని ఉపహారాలకున్న భీమేశ్వరునికి పుట్టెడు క్షేత్రము క్రయముగా కాలోచితమాల్యాముటిం ఒం తోటబంటు జీతాన్ని ఖ ౧ క్షేత్రమున్ను యీప్రకారంగా సమర్పణ చేసినారు. రంగమంటపం ముందర స్తంభాన్ని శాసనం వ్రాయించినారు. (A D 1444) శాలివాహన శకవరుషంబులు ౧౩౬౬ అగు నేటి రక్తాక్షి సం॥ర ఫాల్గుణ బ ౧౦ లు మంత్రి ప్రగడ సూరయ్యగారు కుమారరామచాళుక్యభీమేశ్వరుని ఆలయములోను వుత్తరపైపునను తాండవమహేశ్వరుడు అనే శిలామూర్తిని ప్రతిష్ట చేయించినారు. శాలివాహనశకవరుషంబులు ౧౩౭౦ అగు నేటి విభవసం॥ర కార్తీక శు ౧౫ ఆదివారం

నాను యీభీమవరాన్ని వృత్తగం కోసెమమూరాజవున్న జల్లూరి గ్రామాన శ్రీసోమే శ్వరుని ఆలయముఖమండపాన్ని ఆవూరి యల్లడు తమతండ్రి భీమగోపుకున్ను తల్లి యరమ్మకున్ను పుణ్యముగా వకశిలాస్తంభం చేయించినాడు. యిటుతరువాత ఆదేవా లయం శిధిలమైపోయివుండగా స్తంభం తీసుకొనివచ్చి (ప్రొన్నెంబరి మొదలి మొదలిపీ నాడు)భీమేశ్వరుని నందిమంటపం అంతన్ను శిధిలమై వుండగాను ఆయనకొస్తును జల్లూరి నుంచి తెచ్చిన స్తంభం వేసి కట్టించినాడు. ఆస్తంభంమీదనే శాసనం వుంది. AD (1450) శాలివాహనశక వరుషంబులు ౧౩౭౨ వ అగునేటి ప్రమోదూత సం॥ర శ్రావణ శు ౧౩ గురువారం శ్రీకృష్ణరాయమ భీమేశ్వరదేవర తిరుమట్టూము తెలోని దుర్గాంబిక దక్షిణపుదిక్కున పాపకామోభక్తుడు గుడి కట్టించి తమతల్లి అన్నయసాని పేరాను తమి తండ్రి భీమాభక్తుని పేరాను అనభీమలింగమును ప్రతిష్ఠచేసి ఆదేవర వుపహారాన్ని పందుము చేనున్ను ఆరగించే పళ్లెడమున్ను వుపహారాలమీద చల్లాదములులను ఒకమొద వున్న సమర్పణ చేసినాడు.

(A D 1450) శాలివాహన శకవరుషంబులు ౧౩౭౨ వ అగు నేటి ప్రమోదూత సం॥ మాఘ బ ౧౪ గురువారమందు శివరాత్రి సూర్యగ్రహణ పుణ్యకాలమందు శ్రీమ త్కుమారరామ చాళుక్యభీమేశ్వర దేవరలకును అనభీమలింగమునకున్ను కోటికలపూటి గంగయ్యాను, కాని పాప కామయ్యసానన్నయును తమకు నూరాజోన్యులచేతాను సదాశివునిచే తాను క్రియలబ్ధమైన బిక్కవోలి స్థళములోను అగ్రహారము ఆయనకు వుపహారాన్ని సమర్పణచేసి భీమేశ్వరుని ఆలయముయొక్క ప్రదక్షిణప్రాకారాన్ని దక్షిణద్వారంవెలపటి మండపస్తంభాన్ని శాసనము వ్రాయించినారు. (A D 1468) శాలివాహన శకవరుషంబులు ౧౩౯౦ అగు నేటి బహుధాన్య సం॥ మాఘ బ ౧౪ గురు వారం శివరాత్రి సూర్యగ్రహణ పుణ్యకాలమందు శ్రీమత్కుమారరామ చాళుక్య భీమలింగేశ్వరునకు కౌండిన్యగోత్రోద్భవుడైన కళింగపు మాబిరాజుకొడుకు వీరన్నగారు బిక్కవోలిస్థళములోను అగ్రహారం పినవెండ్రిలోను, తమకు క్రియలబ్ధమైన చతుర్థాం శ్యము గృహారామసస్యక్షేత్రాలు కృభమున్ను నిత్యనైవేద్యానకు సమర్పణచేసి లోని ప్రాకారానకు దక్షిణంద్వారం వెలపట శిలాస్తంభాన్ని శాసనం వ్రాయించినారు.

(A D 1458) శాలివాహన శకవరుషంబులు ౧౩౯౦ అగు నేటి బహుధాన్య సంవత్సరం మాఘ బ ౧౪ గురువారం గజపతి రాయల్కు నుకృతమైనట్టుగాను గజపతి

వారిభృత్యుడు లంఖిక్కెణ్ణి భైరవయ్యగారున్ను గజపతివారి ప్రాపకంలో వున్న భోగంది గంగసాని, పుట్టెడు చేనున్ను అడ్డెడు బియ్యపు వుపహారానుకున్ను శ్రీమత్కుమారా రామచాళుక్య భీమేశ్వరలింగానకు సర్వమాన్యముగా యిచ్చెను. (A D 1494) తూర్పుద్వారం ఎదటి దిగువవున్న శాసనం శా॥శ॥ ౧౪౧౬ అగు నేటి ఆనందసం॥ పుష్య శు ౧౦ సోమవారం పాలూరి వీరమనాయుడి కొమారుడు యర్రమనాయనిం గారు తమతల్లి పోతాంబకున్ను తండ్రికిన్ని సుకృతమౌనట్టుగా యేలానది వద్దనుండి యెలుతుర్తినది తవ్వించి గోనేడపాలిమేరలోగా తెచ్చి గుడుగెడ్డకు కలిపి యీధర్మం శ్రీమత్కుమారారామ చాళుక్య భీమేశ్వరస్వామికి అర్పితం చేసినారు. యిందుకుగర్భ గుడి ద్వారంముందటిస్తంభానకు శాసనంవ్రాయించినారు. కపిలేశ్వరగజపతికుమారుడైన పురుషోత్తమగజపతి ఆంధ్ర కళింగ దేశాలు ప్రభుత్వంచేసినాడు. యీయన్నకొమారుడైన ప్రతాపరుద్రగజపతి యీయన కళింగ ఆంధ్రదేశములు యేలుతావుండి పశ్చిమరి వుదయగిరి దుర్గంలోన గజపతివారితరుపున తిరుమల కోపరాయమహాపాత్రుణ్ణి వుంచిరి. కొండవీటిదుర్గములోన ప్రతాపరుద్ర గజపతికొమారుడు వీరభద్రగజపతి, కొమారంహాల వీరపాత్రుని కొమారుడు నరహరిదేవు శ్రీనాథరాజ కొమారుడు లక్ష్మీపతిరాజు జన్యావం కనుమాపాత్రుడు సుప్రపాల చంద్రమహాపాత్రుడు పూసపాటి రాచిరాజు రాచూరి యల్లమ్మ్యాను వుద్దండఖానుడు వీరు తగిన సైన్యంతో వుండిరి. కళింగదేశం ప్రభుత్వంచేస్తూ వున్న ప్రతాపరుద్రగజపతి కటకపురియందు సింహాసనస్థుడై ప్రభుత్వము చేస్తూయుండేవాడు. త్రిలింగమధ్యస్థమై వుండే ఆంధ్రదేశమందు అఖండగౌతమీమహానదికి పూర్వ భాగమునందు వుండే పోలునాడు, కాకినాడు, శలపాక నాడు యీమూడునాడులున్ను ఎంటిపిల్లివారు రుజువులో పోకపోయినందున వారిజమీతీసివేసి చిట్నీడువారు అనే వెలమవారి సదరహీ మూడునాడులున్ను జమీనులు యిచ్చినాడు! పశ్చిమరాజ్యమందు విద్యానగరపట్టణమందు నరపతిరాయసింహాసనానకు అధిపతులైన శ్రీమన్మహారాజాధి రాజరాజపరమేశ్వర శ్రీవీరప్రతాపవీర కృష్ణదేవరాయమహారాయలు సైన్యముతో తర్లిపోయి వుదయగిరి దుర్గమును హరించి, దుర్గము మీద వున్న తిరుమలరాయ మహాపాత్రుని బట్టుకుని అక్కడనుంచి సైన్యంతోకూడా కదలివచ్చి వినుకొండ, బెల్లంకొండ, నాగార్జునకొండ, అద్దంకి, అమ్మనబోలు, తంగేడు, క్యాతవరం, మొదలైన గిరిదుర్గస్థలదుర్గాలు హరించి, కొండవీటికి

విచ్చేసి దుర్గంచుట్టి దారినడచెప్పరాలు పెట్టించి, దుర్గం లగ్గలుపిడిపించి అందుపైవాడ వున్న పాత్రసామంతులను మన్నెవారికి జీవగ్రాహముగా పట్టుకొని, వారికి అభయదానములుయిచ్చి, అక్కడనుంచి విద్యానగరముకు విజయంచేసి (A D 1515) శాలివాహన శకవర్షంబులు ౧౪౩౭ అగు నేటి యువనామసంవత్సరమునందు కళింగదేశము జయించవలెనని విచ్చేసి, కర్నాటక దేశమునడచి, జమ్మిలోయబడి, కోనసీనుంచి కొండపల్లి స్వాధీనను, పొట్నూరినుండి పడ్డాది మాడుగులసాదించి, కటకముమీద మేహముచేసి, ప్రతాపరుద్రగజపతితో యుద్ధముచేయగాను గజపతి కటకపురపడిచి పరారుఅయి లేచిపోయి తరువాతను సలవాఅయి నరపతికృష్ణరాయలుకు తనకొమార్తెను యిచ్చినాడు. అంతట నరపతికృష్ణరాయలు వారు తిరిగి విద్యానగరముకు లేచిపోయిరి. కాకినాడు, పోలునాడు, శలపావ, యీమూడునాడులున్ను చుట్టుపట్టివారికి జమీదారీ నడుస్తూవుండెనది. యీ ప్రకారం జరుగుతూవుండగా అందులో రావువారు అనే కొందరని పశ్చిమరాజ్యమందు బెజవాడదగ్గిర పూసపాటి మాధవవర్మఅనేరాజు సహింపలేక, వారితో యుద్ధముచేసి పరాభవుఅయ్యి వార్ని కల, గానుగలు ఆడించి, చంపించినాడు! వారియొక్క స్త్రీలు కొందరు గర్భిణీలు అయివుండగ గర్భములుసహా ఛేదించి మొగశిశువు అనే నిమిత్తం సహాలేకుండా కొట్టివేసినారు! ఆసమయంలో రావు సింగమనాయుడు అనేఆయన భార్య గర్భిణీ అయివుండి వక బ్రాహ్మణియింట జొచ్చివుండగా మాధవవర్మ సైన్యం వచ్చి ఆబ్రాహ్మడియిల్లు చుట్టుకున్నది! తత్కాలమందు ఆబ్రాహ్మణుడు ఆచిన్నది తన కొమార్తెఅని ఆచిన్నదానిని ప్రాణసంరక్షణముచేసి కాపాడుతూవుండెను. తరువాత ఆచిన్నదానికి కొమారుడు కలిగెను. ఆచిన్నవానికి అనుపోతనాయుడు అని పేరుపెట్టి వెలమవారి చిన్నవాడని ప్రకటన కాకుండా ఆబ్రాహ్మణుడు సంరక్షణచేసి పెండ్లిసహా చేసెను! తరువాత ఆ అనుపోతనాయుడు కుటుంబ సంరక్షణార్థమై రేచడుఅనే వక మాలవాడ్కి దగ్గరతీసి వాడ్కి పాలికాపుతనంవుంచుకొని కృషిచేసుకుంటూ అందువల్ల జీవనం జరిగించుకుంటూ యుండేవాడు. తరువాతను ఆ అనుపోతనాయుడ్కి సింగమనాయుడు, మాధవనాయుడు అనే యిద్దరు కొమాళ్లు గలిగిరి. వకనాటికాలమందు అనుపోతనాయుడు పొలములో రేచడనే పాలికాపువాడిచేత దున్నిస్తూవుండగా నాగటికొనను ధనని క్షేపంచేసివున్న కాంగుయొక్క గొండెంతగిలి ధ్వనివినవైనది! అనుపోతనాయుడు తప్పించి దున్నుమని చెప్పినాడు అంతట రాత్రి ధనలక్ష్మి అనపోతనాయుడికి

స్వప్నమందు కనబడి నీకులభ్యం కావలెనని నేను సిద్ధమై కనపడియుండగా నీవు పరిహరించవలసినదేమి ? నీ పెద్దకొమారుణ్ని బలియిస్తే ఇంపుఅవుతానని చెప్పినదట ! అందుకు అనుకూలించక అనపోతనాయుడు వూరకె వుండెను. మరునాడు రేచడనే పాలికాపువాడు అనపోతనాయణ్ని రహస్యంగా పిలిచి నిన్నటిరోజు దున్నుతూవుండగా గోలెం చప్పుడాయెను. తవ్వించరైతెరి యేమని అడుగుదే తవ్వుదామని ఆరాత్రివేళ ఆరేచడిచేత గోలెంతవ్వించి అక్కడ వాణ్ని శిరస్సుఛేదించి బలియిచ్చి ఆధనం అనపోతనాయుడు సంగ్రహించుకొనెను. అక్కడికి యింకా పశ్చిమరాజ్యమందుక్కు కొమాళ్లు భార్యతో కూడా లేచిపోయి, సైన్యమును గూర్చుకొని తిరుగావచ్చి పూసపాటి మాధవవర్మతో యుద్ధముచేసి మాధవవర్మను జయించి ప్రతిష్ఠకొఱకు ఆయుద్ధభూమి రణాగురిపెనట ! అది యేలాగంటె యుద్ధసంక్షేపం అయిన నాడు రెండుఝాముల రాత్రివేళ మనిషిపుణుకలోను పచనమైన అన్నం రక్తముతో కలిపి వుంచి తాను శిరస్నానం చేసి వస్త్రహీనముగా యుద్ధభూమికి అప్రదక్షిణముగావచ్చి భూతబలిచెప్పి యీయన్నం చేత తీసుకొని యుద్ధభూమిపైకి యెగరవేస్తూ వస్తే భూత ప్రేత పిశాచ ప్రేరితములై రణరంగమందలి నిర్జీవక శేబరములు లేచి బలివేసిన యన్నము అందుకొని భక్షిస్తూవచ్చినవట ! యీప్రకారం రణంకుడిపినందున్న ఆ అనపోతనాయుడికి జయలక్ష్మి మిక్కిలి సహాయముగావుండేది ! కాని పాలికాపువాడైన రేచణ్ని చంపించినందున వాడియొక్క యీతిబాధ మిక్కిలి అవుతూవచ్చేవేళకు తెలిసినంతలో, ఆ రేచడు అవేళ ముఖంగా చెప్పినక్రమం తన పేరు అనపోతనాయనివారు వంశపారంపర్యముగా గోత్రనిర్దేశంచేసుకొని యీవంశమందు యెవరికిఅయినప్పటికి పురుషులకు వివాహంచేసుకొ పొయ్యేసమయమునందు తనకు యిష్టమయ్యేలాగున జరిగిస్తే వీరికి తనయీతిబాధలు తప్పునని చెప్పిన నిమిత్తంచేత తదారభ్యం అదేప్రకారం నేటివరకు నడుచుకుంటుయున్నారు. (ఆదే రేచర్లగోత్రింకాబోలు) ఆయనకుమారుడు శింగమనాయుడు. యీయన సమస్త విద్యలయందు సమస్తతంత్రములయందు విచక్షణులైనందున యీయనకు సర్వజ్ఞసింగమనాయుడనెడి వాడుక. యీయన పశ్చిమరాజ్యమందు మెతుకూ కైలాసకోట ప్రాంత్యమందు కొంత సీమ జాగీరు అనుభవిస్తూ వుండేవారు. ఆయనవద్ద శ్రీనాథుడు అనే ఘనకవి వుండెను. ఆయన నైషధంఖాశిఖండం మొదలైన కొన్ని సంస్కృతగ్రంధములు తెలిగించినాడు. శ్రీమత్కుమారారామ చాళుక్యభీమేశ్వరస్వామివారి స్వస్తిశ్రీసర్వలోకా

శ్రీయ శ్రీవిష్ణువర్ధన గజపతిమహారాజులుంగారు యిచ్చినగ్రామాలు చోడవరపు
దిల్లాయితీలోను, భీమవరం, బోయిన్నపూడి, గొల్లమందల, వోల్లూరు, పల్నాటి గ్రామాదులు,
చామర్లకోట, కాపవరం, వుండూరు, కొప్పవరం, పుల్లేరు, కల్లేపల్లె కూడా పదిగ్రామా
దులు నిత్యనైవేద్యదీపారాధనలకుగానుయిచ్చినారు. యీప్రకారం తాటి ఆకులమీద
వ్రాసినదాన పత్రము భీమేశ్వరస్వామిఅర్చకుడు కోడమంచిలి పార్వతీశందగ్గరవున్నది.
యీప్రకారం జరుగుతూవుండగా ఆదేప్రకారం యిటుతర్వాతను అనవేమారెడ్డిగారి
నాడున్ను జరిగినది. యిటుతరువాతను తురుష్కుల ప్రభుత్వములోను పొల్నాటి
దేశాధిపులు దుర్యోధనం అప్పనపాత్రులుంగారు వఖ వుండూరుగ్రామంమట్టుకు భీమే
శ్వరునికి నడిపిస్తూవుండిరి. యీఅప్పనపాత్రుడు కొన్నాళ్లు పొల్నాటికి యిజారాచేసి
ప్రభుత్వం చేస్తూవుండెను. యిందుకు దాఖలా తాటియాకు దానపత్రం
భీ మే శ్వ ర స్వా మి అ ర్చ కు డు కో డ మం చి లి పార్వతీశంవద్ద వున్నది.
ఆదానపత్రంలో ప్రమోదూత సం॥ర వైశాఖ శు ౧౫ సోమవారం అని వ్రాసివున్నది.
యింతేకాని శకంవ్రాసి వుండలేదు. యీసర్వజ్ఞసింగమనాయని వారికమ్మలు మాధవ
రావు. యీయన మహావైష్ణవభక్తిచే వుండి శ్రీరంగంలో శానాదినములు నివాసం
చేసివుండిరి. కాంచీపట్టణమందు వరదరాజస్వామివారి ఆలయమున్ను జంబుకేశ్వరుడల
యీశ్వరుని ఆలయమున్నూ వకటి వకటి అభిముఖముగా వున్నవి. గనుక వరదరాజు
వాహనం మధ్యరంగంచాలు ! మిగిలిన జంబుకేశ్వరుని ఆలయంవైపునకు వెళ్లితే శివభక్తులు
అంతా కూడి హంగామీజరిగించేవారు. యీశ్వరుని వాహనము వరదరాజస్వామి ఆల
యమువైపునకు మిగిలివస్తే విష్ణుభక్తులైనవారు యేకమై యీశ్వరుని వాహనంమీద
హంగామి జరిగించేవారు. యీప్రకారంగా అన్యోన్యకలహము ప్రతిసం॥రం వుత్సవము
లలో జరుగుతూవుండేది. వుభయులు వకనాటికాలమందు వడంబడికలు చేసికొనిరి.
యేమంటే విష్ణుభక్తుణ్ణి శివభక్తుణ్ణి యిద్దరకు అధిపతులైరి! యీవంశీకుడైన రావురంగారా
యుడు యీయననాడుపూర్వంవీరిపూర్వుడైన సర్వజ్ఞసింగమనాయుడు వారి నాడువారికి
జాగీరు నడుస్తూవుండే మెతుకు కైలాసకోటలు ఢిల్లీతట్టున సరదార్లు ఆక్రమించుకొన్నం
దున యీరంగారావు తురుష్కులతో లడాయిచేసి మెతుకూకైలాసకోటలు సాధించి
నాడు. ఆయనకొమారుడు ధర్మారావు ఆయనకుమారుడు లత్సారావు వీరినాడు
మెతుకుకైలాసకోటలు తిరుగా తురుష్కులు ఆక్రమించుకొనిరి. యీలత్సారాయనిం

గారికి సర్వారావు మాధవరావు వేమారావు అను ముగ్గురు కొమాళ్లు కలిగిరి. వీరు గోలకొండ ప్రవేశించి తానీశావారి క్రింద సర్దారీ చేస్తూవుండిరి. మాధవరాయనింగారికి గుర్వారావు తెనుగురావు నారసింహారావు రంగశాయిరావు నలుగురు కొమాళ్లు (1611–1672) వీరిలో తెనుగురావుగారు సులతాను అబ్దుల్ హుస్సేన్ కుతుబ్షాగారి తాబేలోను రాజమహేంద్రవరపు సరకారులో సర్లస్కరులయినాయితే నాలుగు వేలమంది రాన్ బలతోటి రాజమహేంద్రవరములో వుంటూవుండిరి. యీయనకు అనపర్తి గ్రామంవసతి నడుస్తూవుండేది. యిందుకు ఆగ్రామంలో శిలాశాసనం వివరం యేమిటంటే AD 1605 శాలివాహనశక సంవత్సరంబులు ౧౫౨౭ అనునేటి విశ్వావసు సం॥ గ్రామణకు ౧౫ లు అనపర్తి గ్రామం తత్పూర్వమంగా దివాణమునకుయిచ్చే పెంట్లికట్నము అనే పన్ను అక్కరలేకుండా గ్రామస్థులకు సర్వమాన్యం చేసియిచ్చినారు. తెనుగురాయనింగారికి, మాధవరావు, వెంకటపతిరావు, చిన్నారావు, చంద్రిరావు, జగ్గారావు, కృష్ణారావు, రంగశాయిరావు, యీఅరునొకరు కొమాళ్ళు గలిగిరి. తెనుగురాయనింగారి తమ్ముళ్లు నారసింహారాయనింగారికి చిన్నారావు, నీలాద్రిరావు, రామారావు, ముగ్గురు కొమాళ్ళు కలిగినారు. తెనుగురాయనింగారు కొన్నాళ్ళు రాజమహేంద్రవరము ప్రాంత్యమునవుండి తురాణ్యాంతరపున సరదారీపనిలోవుండి కొమాళ్ళను అందర్ని స్వదేశములోవుంచి తాము శ్రీజగన్నాయకులవారిని సేవించగలందులకు శ్రీపురుషోత్తమునకు విచ్చేసి అక్కడ స్వర్గస్థులుఅయినారు. యిక్కడ కాకినాడు, శలపాక, పోలునాడు యీమూడు పరగణాలున్నూ చిన్నేడివారికి జమీందారీకింద జరుగుతూ వుండేవి. కడియం ముత్తాపురు మెళ్లవారు అనే వెలమవారు జరుగుతువుండెను. బెండపూడి, యినుకపల్లి పరగణాలు రెండున్నూ ప్రత్యేకముగా జమీదారీకింద జరుగుతూవుండేవి. తెనుగురాయనింగారి పెద్దకుమారుడైన మాధవరాయనింగారికి తెనుగురావు, జనార్ధనరావు, అనే యిద్దరుకుమాళ్ళు గలిగిరి. చంద్రిరాయనింగారికి మాధవరావు, నారసింహారావు అనే యిద్దరుకుమాళ్ళు గలిగిరి. తెనుగురాయనింగారి కుమాళ్ళు నలుగురున్నూ చిన్నేడివారి సంస్థానములోచేరిన చామర్లకోట గ్రామమున్న గోపాలస్వామిదేవాలయమువద్ద లోగిలి కట్టుకొని అక్కడ నివాసంచేసుకుని వుండిరి. కడసారపుఅయిన్న రంగశాయి అనే ఆయన రెండువేలమందితో గోలకొండకుపోయి సులతాను(1611–1672)అబ్దుల్ హుస్సేన్ కుతుబన్మ్రలుగారి దగ్గర సరదారులో వుండెను. ఆయన చతురంగముయెత్తు బహు

మిక్కుటముగా చూచేవారట! అందుచేత హాయిగా వుండినప్పుడు అబ్దుల్ హసేన్ కుతుబన్ముల్కు గారు యెప్పుడయినా రంగశాయిరావుగారిని పిలిపించి చతురంగము చూస్తూ వుండేవారట! (1672–1688) యిదిగాక శిష్టవాములతో చేరిన నిమిత్తం వచ్చినప్పుడును రంగశాయిరాయుడు ఖామందువద్దలో మనోవంచన లేకుండా ప్రవర్తిస్తూయుండునట. ఇందువలన యీయనయందు ఖామందు నిండా అనుగ్రహం గావుండెను. యిక్కడ స్థలంలో చిక్కేటివారిసంస్థానంతో చేరిన (పనికి పైకం బాకీకమును గురించి యేమి) రావుచంద్రారావు రావుజగ్గారాయనింగారు దర్బారులో చిక్కేడివారిని గురించి జామీనులు అవుతూ యీప్రకారం వుంటూ వుండగా రంగశాయినాయుడు గోలకొండలో సులతాను అబ్దుల్ హస్సన్ కుతుబన్ముల్కు గారితోటి ఒకనాడు చతురంగబలం చూచే వేళ యెత్తుచూచేటంతలో ఆలస్యం అయినందున ఖామందులవరం చేసి యెత్తు తాళిసేయక త్వరగా చూడమని చెప్పిరట! ఆమాట యీయనకు నిండా ఆయాసం తోచి తమరు ఖామందులు, మేము నౌకర్లము, మా మర్యాద గడపలేక మీరు ఆతీరున శలవుయిచ్చేదే కాని యెత్తతాళిచేసేటందుకు శక్తి యేమిచాలుతుంది. అలాగని చెప్పి తత్కాలమందే ఆయనకు ఖంగా దేహం చాలించెనట! అంతట నవాబు బహు నొచ్చుకొని యథార్థముగా విచారించి పెద్దమనిషితనం హక్కు వున్నది గనుక ఆయన అన్నగార్లయిన చంద్రారావు, జగ్గావుగారికిని వుభయులను గోలకొండకు పిలుపించిరి. అదివరకు చిక్కేడువారు పైకం బాకీపడి పరగణాలు పాడు చేసివుండగా సదరహి కాకినాడు, శలపాక, పోల్నాడు పరగణాలు మూడున్నూ రావుచంద్రారాయనింగారి పేరటికి జమీందారి మొకర్రరు చేయించి అందుల పేష్కషు యేటయేటా సరకారుకు చెల్లించుకుని పరగణాలు పాస్తు చేసుకొని యిదిగాక మవుంజే శామలకోట సామజరె గోవిందపాలెం గొల్లమందలపాడు వారిస్వకీయఖర్చును గురించి మొఖాసాయిప్పించి నాలుగువేల రాణావకు ముజరా చెప్పి క్రమముగా అమలు పరవానా సబలుముద్రవేసినవి మొహారుదస్తుతోటి సాదర పయచేయించి చోపుదారును డంకా ఘడియారం మొదలయిన బిరుదులున్నూ తగిన ఖిల్లతులున్నూ యిప్పించి అంపించగా యీవుభయులువచ్చి పిఠాపురంలో పూర్వపుకోట భద్రముచేసుకొని అక్కడ ప్రవేశించివుండి పగణాలు పొత్తు పరచుకున్నారు. శామలకోట ముజరాలుసహా మొఖాస కింద అనుభవిస్తూవున్నారు. చంద్రారాయనింగారు మవుంజే సర్పవరంలో కొంతభూమి ఖండ్రికే యేర్పరచి గట్టుకు జగన్నాథాచార్యులు అనే శ్రీవైష్ణవులుకు అగ్రహారం యిచ్చి

వుంచి గాను ఆయన ఆభూమివృత్తులు యిరువై యొకటి యేర్పఱచి శ్రీభావనారాయణ
స్వామి దేవాలయం యెదుట శ్రీవైష్ణవ అగ్రహారం చేసినారు. ప్రస్తుతంలో వీరికి [illegible]
ణాలు యిచ్చేటప్పుడు యీపరగణాలు పాడుపాయి మారిదాఖలు అయివుండెను. గనుక
యేలేరునవచ్చేనీరు కింమీరు శీమకుఆరురోజులున్నూ పదిరోజులు పాల్నాటిపరగణా
కున్నూ యీప్రకారం నీరుపారించేలాగున సులతాను అబ్దుల్ హాస్సన్ కుతుబన్మలుకు
గారివద్ద నిర్ణయమైనది, (1671—79) చంద్రారాయనింగారి తరువాతను జగ్గారాయ
నింగారు ప్రభుత్వంచేస్తూయుండి కసుబా పిఠాపురానకు దక్షిణభాగమందు మామిడి
చెట్లు మొదలయిన వనం వేయించినారు. యీయన అన్నయ్యగారయిన నారసింహ్వ
రావుగారికొమాళ్ళు నీలాద్రిరాయనింగారు పాసల్లస్కర్లుతో గారితోడుగా (1649—
1688) పెద్దాపురంవచ్చినందున నారసింహరాయనింగారికి వత్సవాయ తిమ్మరాజుగారు
సురక్షింకోకలు బహుమానంచేయబోతే అక్కరలేదు అని నారసింహరాయనింగారు
తమకుమార్తె పిఠాపురంలో వుంటారున్నూ ఆమెకు పసుపుకుంకమకింద శాశ్వతం జరిగే
లాగు నిర్వాహకంచాయవలసినదని చెప్పిన విశ్వాసం మనస్సుయందువుంచి పెదతిమ్మ
రాజుగారు చాళుక్య భీమవరంగ్రామము పసుపునిమిత్తం కుంకమకై రమణయ్యగారికి
యిచ్చినారుగనుక అదిన్ని పిఠాపురం తాలూకాకింద కలిసినది. అదివరకు బెండపూడి
పరగణా యినుకపల్లిపరగణా రెండు అలాయిదా కసుబా బెండపూడికింద జరుగుతూ
వుండేది. జమీదార్లరుజావులోరు నందుచాత సల్లస్కరులు బెండపూడి యినుకపల్లిపర
గణాలు అమాంతం చేసుకొని అమానిమీద బందుబస్తులో రాకవున్నందుచాత పిఠాపు
రంతాలూకామీద దఖలు చ్చాయబోతే ఆపరగణాలు రెండున్నూ పాడులోవున్నది
గనుక నష్టమువస్తుందని రావువారు రెండుపరగణాలు తమరు భరించలేకుంటే యినుకప [illegible]
పరగణా వత్సవాయవారికింద దాఖలుచేసి బెండపూడి పిఠాపురం తాలూకాలో లిపి
నారు. ఆలాగుననే, దరిమిలాను చల్లపల్లి చెల్లూరుమురాలు కలిసినవి. మాధ[illegible]యనిం
గారి తరువాతను వీరితమ్ములు నారసింహ్వరాయనింగారు ప్రభుత్వంచేశారు. అటు
పిమ్మట నారసింహ్వరాయనింగారు [illegible]ళ్ళు కొంచెందినములు ప్ర[illegible]త్వంచేసి స్వర్గస్థ
లయినారు. తరువాత రాయనింగారి కొమాళ్ళు వెంకటకృష్ణారా[illegible]నింగారికి (1728—
1759) పట్టాభిషిక్తులయిరి. యీవెంకటకృష్ణారాయని[illegible]రు సరకారు అధికారం
లేకుండా అల్లరి ప్రభుత్వంచేస్తూవుండిరి. అంతట [illegible]కాణ్యాం గోలకొండనుంచి ఆజీ

సామర్లకోట కైఫీదు

హుస్సేన్ అనే సేనాపతి (సల్లస్కరుడు) యేలూరు, రాజమహేంద్రవరం, కళింగరాజ్యములకు వస్తూయుండగా యేలూరుసర్కారునుంచే తిరుగకొట్టె. తెలిసిన్ని మొగలతుర్తి సమస్థానికులయిన కలిదిండి రామరాజు అనే ఆయననున్నూ ఉభయులూ ఆజీ హుస్సేనతోటి రెండుమూడు ఆవర్తులు యుద్ధంచేసి అంతట నిల్వలేక గోదావరికి యివతల పెద్దాపుర సంస్థానం ప్రభుత్వం చేస్తూవున్న వత్సవాయి రాగమ్మగారినిన్ని పిఠాపురంతాలూకా ప్రభుత్వం చేస్తూవున్న రావువెంకటకృష్ణారాయనింగారినిన్ని ఉభయులను కుమ్మకు చేసుకొని ఆజీ హుస్సేను అనే సేనాపతిని గోదావరి యివతలకు రాకుండా కొట్టవలెనని ఆలోచనచేసి వున్నంతట సల్లస్కరుడు రాజమహేంద్రవరానకువచ్చెను. అంతట రామరాజు సుబ్బన్నగారు వత్సవాయి రాగమ్మగారి పక్షమునుంచి కొంత సైన్యము (1454–55) కుతీసుకొని ఆనందసంవత్సరములోను రెండు ఆవర్తులు ఆజీహుస్సేనుతో లడాయిచేసి నిభాయించలేక రామరాజు, సుబ్బన్న వీర్లువుభయులున్నూ పిఠాపురం ప్రవేశించిరి. సల్లస్కరుడు పెద్దాపురానకు పశ్చిమమైపునవచ్చి దిగివుండి రాగమ్మగారికి రాయభారం అంపించి మీది ప్రాచీనసంస్థానం వున్నది. ధర్మరాజులు వున్నారు. మీ సంస్థానం మీకు స్థిరపరచేటందుకు మాకు యేమి తేడాయున్నది. ధర్మదేవత మీకు స్థిరపరచియున్నది. అది మీసంస్థానం. మీదీవున్నదిగాని మరివకటి కాదు. మీకొమాళ్ళను అంపిస్తే దర్శనంచేసుకొని వారికి సమస్థానం స్థిరపరచి సేను లేచి వెళ్ళుతూయున్నామని మర్మంచేసి రాయభారం అంపిస్తే అనుకూలించి రాగమ్మ తన కొమాళ్ళయిన తిమ్మరాజు, బలభద్రిరాజు యిద్దరు ముగ్గురుమనుష్యులతోటట్టు అంపించగా ఆవుభయులున్నూ డేరాలవద్దనే ఆజీహుస్సేను పట్టుకొని నూనెకాచించి జొన్నవెన్నులతో వీపుమీద కొట్టించి చంపించినాడు. యీవర్తమానం నగరులోనికి తెలసి చల్లాపెద్ది అనే నేవడు రాజుగారి ఆడంగులను అందరిని యిండ్లలోవుంచి చిచ్చు అంటించినాడు. రాగమ్మ మొదలయిన స్త్రీలు అంతా సమాప్తి అయిరి. తిమ్మరాజుగారి కొమారుడు జగపతిరాజు యీడాదిశిశువు అయివుండగా ఆశిశువును ఒకబ్రాహ్మణమనిషి చేతికి యిచ్చి విజయనగరంలో విజయరామరాజుగారి ఆధీనంచాయమని అంప్పించగానే చేబోలు మార్గాన తీసుకువెళ్లిరి. అంతట రావు వెంకటకృష్ణారాయనింగారు తమకు సన్నిహితజ్ఞాతియైన రాజుబుచ్చన్నగారిని వెంటబెట్టుకొని రామరాజు సుబ్బన్నగార్లు సహా అల్లరిపనిచేయడానకు కోటపల్లిమన్యానకు (A D) 1554—60 లేచిపోయిరి.

ఆనందసంవత్సరంలోను తోటపల్లివెల్లిజనం అంతా మన్యపుసంకటాలచాత హతమై పోయిరి. వెంకటకృష్ణరాయనింగారున్నూ అక్కడనే దేహం చాలించినారు. అంకటరావు బుచ్చన్నగారు కొంతమందినిఖూడుకొని దేశంమీద ఫితూరీచాయచూనకు A D 1555న యాత్రసడుతూవుండగా అంకటబుచ్చన్నగారినిఅజీహుస్సేనుపిఠాపురంలో రాక్షస సంవత్సరంలో పట్టుకొని తలకొట్టించ వేసినారు. అజీహుస్సేను కొమారుడయిన నూదిన్ హుస్సేనుఖాను తనతండ్రియైన అజీహుస్సేను తనకేరిటి అజ్ఞయిచ్చి వత్సవాయి తిమ్మరాజు బలభద్రిరాజుగారిని పిలిపించి బలాత్కారంగా చంప్పించినాడని యీవ్యాఖ్యచేత అజీహుస్సేనును బలవంతంగా మెడమీదకాళ్లువేసి తొక్కించి చంప్పించ్చినాడు. యీ వర్తమానం గోలకొండకు వ్రాసినంతలో నూర్దిహుస్సేన్ఖానుడు చేసినకార్యం మంచ్చిదే అని యీయనకు రాజమహేంద్రివరం కళింగసర్కార్లుకూడా అధికారంయిచ్చి పరవానా అంప్పించిరి. ఆప్రకారం నూరుద్దీహుస్సేనుఖానుడు పౌంజుతోకూడా కళింగమీదకు మోరాముచేసి పెద్దాపురపురపు సమస్తానం జప్తి. అమానీలోవుంచ్చి తిమ్మరాజుగారి కొమారుడైన జగపతిరాజుగారిని విజయనగరం తీసుకువెళ్లకుండా అటకాపుచేయించ్చి తన లష్కరులోనే నఖు సరదారుని జమ్మాన్ఖైదుగా వుంపించి తాను కళింగకు పోతూ వుండగా చేబ్రోలుదగ్గరికి వెళ్లేవేళకు రాజా పూసపాటి విజయరామరాజుగారు నలభైవేల పౌంజుతో యెదుటవచ్చి చేబ్రోలివద్ద సల్లష్కరుడితో లడాయిచేసిరి. లడాయిలో నూరుద్దీహుస్సేనుఖానుడు అంబారిలోవుండగా విజయరామరాజువారితరపు అనకాపల్లి భోయీలు అనేపౌంజు రెండువేలమంద్ది పూనుద్దీహుస్సేనుఖానుని అంబారీమట్టుకొని అంబారితాళ్లు తెగబొడిచి నవాబునుపట్టుకొని తలకోసినారు. విజయరామరాజుగారు వత్సవాయి జగపతిరాజుగారిని హవాలాచేసుకొనివున్న సల్లష్కరునితాలూకు సరదారునికి బహుమానంచేయించ్చి ఆచిన్నవాణ్ని విజయనగరం వెంటబెట్టుకొని వెళ్లి తమఅన్న కొమార్లైన ఆనందగజపతిగారితోకూడా యుండిరి. బుచ్చన్నగారిని తలకొట్టినతర్వాత ఆయనకొమార్లు చినమాధవరాయనింగారు ప్రభుత్వంచేసిరి. యీయనకొమార్లు పెద మహీపతిరావు యీయన బాల్యులయివుండగా బుచ్చన్నగారి అన్నఅయిన వరసన్నాడు కొమార్లు నీలాద్రినాయునింగారు వ్యవహారదక్షులైవుండిరి. యీయుభయా చిత్రిభాను పిఠాపురపుకోట విడిచిపెట్టి చామర్లకోటలో ఠాణాచేసుకొని వుండిరి రాజాలుంగారు A D 1582–1643 సంవత్సరముందు పూసపాటి ఆనందగజపతి

సైన్యముతోవచ్చి చామర్లకోట కోటమీదపోట్లాడగా మహీపతిరాయనింగారు నీలాద్రిరాయనింగారు వుభయులు కోటలోవుండి కాకినాడ జగన్నాధపురంలోవున్న వారు మందుగుండు విస్తారముగా కుమ్మకుచేస్తూ వచ్చిరి గనుక గజపతిరాజాగారికి లొంగక జవాబుయిచ్చి పోట్లాడిరి. అక్కడికి కోట సాధ్యంగాకి ం కపోయినందున చాలా విలంబము అయినదిగనుక మున్నా అప్పుడు గజపతివారు రావువారికి సలహాచేసి నది యేమి అంటే మహీపతిరాయనింగారు, నీలాద్రిరాయనింగారు, ఉభయులున్నూ గజపతిగారికి కుమ్మకుగావచ్చిన యింగిలీజుబహాదరువారికి కోటవేలుకోనే నిమిత్తం చామర్లకోట కోటఖాళీచేసి రావువారాగలు పిఠాపురంకోటలో ప్రవేశించేలాగున్నూ రావువారికి తాలూకా పర్గణాకు పేలుగహోలు గాదిమాదులు మొఖాసాయిచ్చేలాగున్నూ తాలూకాచేకేజాకు నూటికి అయిదుగహోలచొ॥ శేరీయిచ్చేలాగున్నూ యిదిగాక తాలూకాలో వెలమదొరలు వంటర్లు మొదలు వ్యవసాయంచేసుకున్నా కావలసినంతభూములు యిచ్చి పండినపంటలకు సగోరుభాగములు యిచ్చేలాగున్నూ గజపతిగారితోపున వ్యవహారస్తులు తాలూకాలో మావరీతుచేసుకోనేలాగున్నూ యీప్రకారం సలహా యేర్పరచి గజపతివారిమీద అలిగి కుంఫిణీవారు అగాడీ పోయి జగ్గంపేటలో నిల్చి వుండగా కుంఫిణీవారిని గజపతి సమాధానంచేసి తెచ్చి వారికోడి చామర్లకోట కోట బురుజుమీదకేయించి గజపతిగారు పెద్దాపురం ప్రవేశించి ఆమార్గానను నల్లచెరువు దగ్గరకుపోయి పౌంజుతోకూడ దిగివుండి వస్నవాయి జగపతిరాజాగారితో కలుసుకోవలసినది అని సలహారత్తమానం పంపించి బహునమ్మకం అను పఱచినందుచేత జగపతిరాజాగారు అనుకూలించి గజపతివారికోటలో పోగముంటట, ప్రయత్నంచేసి పదివేల పౌంజుతోకూడా కలుసుకోగలందులకు గజపతికి యెదుట యెగ్రిచెర్వుసామీప్యానకు రాజు సవారీవచ్చేవేళకు గజపతిగారు కృత్రిమంచేసి పంచరశిఖిరంగులతో నేగులు పగయిరా తాయతయారుచేయించి వుంచి జగపతిరాజుగారు సామీప్యానకు వచ్చిన [illegible]కు ఫిరంగులు బారుచేయించి అగాధు చేయించినందున్న దండు భిన్నాభిన్నంకాగా [illegible]యి జగపతిరాజుగారు పాలకీదడి కోటగోపురాన్ని సవారయి యేమికాయెకీరి కోట[illegible]ప్రవేశించి నగర్లలో కుపాకిమందు పరచించి స్త్రీలతోకూడా చిచ్చుకాల్చుకోన దానికి శి[illegible]గా అంతట గజపతిరావుగారు వచ్చి కోటలోప్రవేశించి సలహావడిపించినవారు [illegible] వచ్చిపోవలసిన నిమిత్తంలేదు జగపతిరాజాగారి కొమాళ్లైన

తిమ్మరాజుగారినిన్ని తాలూకానున్నూ అప్పగింతచేసి జగపతిరాజుగారు మునన్నువచ్చిన స్త్రీలావను యుక్కడనైనా లేదిపొమ్మని యీమాటలు జరిగించినంతట జగపతిరాజుగారు గజపతిరాజుగారిని నమ్మిలేక గజపతిరాజుగారితాలూకు పన్నెండువేల ఫౌజుకు సరదారులయ్యిన యిద్దరు తగిన పెద్దమనుష్యులు వారిఫౌజుతోకూడావచ్చి తమ్మరు గోదావరిగడిచి వెళ్లేపర్యంతము రాజమహేంద్రవరం ఆవలికి సుఖంగా అంపించేలాగున ఆసేనానాయకుల అభయహస్తం పుచ్చుకునేలాగున వారు సరదార్లు ఫౌజుసహాతున్నూ ఫౌజుతోకూడా వచ్చి జగపతిరాజుగారిని రాజమహేంద్రవరమువద్ద గోదావరి దాటించ్చి ఆవలికి సుఖంగా అంప్పించినారు. అనంతగజపతిగారు పెద్దాపురంతాలూకా బందుబస్తుచేయగలందులకు వారి తరపువారిని వ్యాపారస్తులను మొకర్రరుచేసి గజపతిగారు రాజమహేంద్రవరము లేచి వెళ్లినారు. అంతట కాకినాడ జగన్నాధపురం లేవున పరాసుల వారిది వశువాడవచ్చి వుండగా చామర్లకోట కోటలోవున్న రావు నీలాద్రిరాయనింగారు వలందువారి ముఖాంతముగా పరాసులవారికి సలహాదిపించి వారికి నాలుగులక్షల రూపాయీలు యిచ్చేలాగున వప్పుకొని అప్పుడు లక్షరూపాయీలుయిచ్చి వారిని వాడపెగి నాయమీదవచ్చి చామర్లకోటకువచ్చి లాణాచేసుకొమ్మని వాడమీదనుంచ్చి దింపి తీసుకువచ్చి యిన్నూరుమందిని తీసుకొనివచ్చి ఖానాటికి నిల్చినారు అంతట రావు నీలాద్రిరాయనింగారు నాస్తులకిరాకించి యీ సమయములో కార్యము నిభావు అయ్యేలాగున తోచలేదు యిప్పటికి తిరిగి చామర్లకోట వెళ్లుదామని చెప్పితే వత్సవాయి జగపతిరాజుగారు అనుకూలించక వచ్చినవారము రానేవచ్చినారము తిరిగి వెళ్లవలసినదియేమి ప్రాణభయముని అయిదారువందలమందితో నడచి గజపతిరాజుగారి ఫౌజుమీద యుద్ధం ఆరంభంచేసినారు. కొంత్త సేపు యుద్ధం అయినతరువాతను వత్సవాయి జగపతిరాజుగారు యుద్ధమందు సుఖానకీంటిరిగి కేవా చాలించినారు. రావు నీలాద్రిరాయనింగారు పరారి అయి తిరిగి చామర్లకోటకువచ్చి అక్కడనిలువక చిన్నబొట్టెలను వెంటబెట్టుకొని జాపుల్లెనారీ మహాస్తానంగా రా[illegible]పురం లేచివెళ్లినారు. అంతట గజపతిరాజుగారు వుందూరునుంచి డేరాలు వేసి కోట అక్కడనిలిచి రావు నీలాద్రిరాయనింగారు చామర్లకోట విడిచి లేచి వెళ్లిన[illegible] కోట ఖాళీగావున్నదిన్ని అని వర్తమానం తెలిసి అక్కడనే వుంచ్చి గజపతిగారివున్న పరాసు చామర్లకోటకువచ్చి కోటలో కుప్పిగ్గీవారి కొడిసుట్టింది

వారిని విడిచివెయ్యగా తిరుగా కాకినాడకు పోయి తిరిగి వాడమీదకు పోయిరి. గజ
పతివారు సామర్లకోటనుంచి రాజమహేంద్రివరం ఫౌంజుతోకూడా ప్రవేశించివుండి
అంతట స్ఫోటకం కనుపించ్చి అక్కడనే దేహం చాలించినారు. తరువాత రావు
మహీపతిరాయనింగారున్నూ నీలాద్రిరాయనింగారున్నూ వుభయులు చిన్నబొట్టెలతో
సహా నాలుగువేలఫౌంజులతోవచ్చి పిఠాపురపుకోటలో ప్రవేశించిరి. అంతట గోల
కొండనుంచ్చి నవాబు అమీరు నిజాముల్లిఖానుబహదరువారు
వచ్చి రాజమహేంద్రిపు గోదావరి అవతల కొవ్వూరితోటలో ప్రవేశించివుండిరి.
అప్పుడు పూసపాటి విజయరామరాజాగారి భార్య చంద్రమ్మగారువచ్చి వకీల్లను
నిజాముల్లిఖానుగారి భేటీకి అంప్పించగా నిజాముల్లిఖానునివారు చంద్రయ్యగారికి సత
మానం అంప్పించినలాగు మీకు సన్నిహితజ్ఞాతులైనవారు యెవరైనా వుంటే పశుచిన్న
వాణ్ని మీమననువచ్చినవారిని తీసుకువచ్చి సమస్తానముకు కాయం చేసుకుంటే మేము
న్నూ అధికారం నియమించి వెళ్ళుతున్నామని చెప్పిరి. అందుమీద పూసపాటి
చంద్రయ్యగారు తమకు జ్ఞాతిఅయిన పూసపాటివారి చిన్నవాణ్ని విజయరామరాజు
నే ఆయనను తెచ్చి సమస్తానమునకు కాయం చేసుకొనిరి. గనుక ఆయనకు నిజాముల్లి
ఖానునిమస్తకం ఖాయంచేసి అప్పుడు AD 1797 పిఠాపురంతాలూకా రావు పెదమహీ
పతిరాయనింగారికిన్ని పెద్దాపురంతాలూకా వత్సవాయ తిమ్మరాజుగారికిన్ని కాయంచేసి
రికే నోటత్తులు యిచ్చి వీరిచేత కానుకలు పుచ్చుకొని తిరిగి గోలగొండకువెళ్లి తాటిపాక
మలో నగరాన్కి వెళ్లి అక్కడ బ్రాహ్మణులకు సంతర్పణ చేయించి అక్కడనుంచి
స్త్రీమానకు లేచివెళ్లినారు. రావుకొమార పెదమహీపతిరాయనింగారు పిఠాపురపు
కోటలో రాజ్యము చేస్తూవుండిరి. నీలాద్రిరాయనింగారు వ్యవహారదక్షులై వుండిరి.
దమహీపతిరాయనింగారి భావమరది అయిన చింతపల్లి రామారాయనింగారి పోద్బలం
చేను నీలాద్రిరాయనింగారి.యందు వ్యవహారము మోతాదు తప్పించి ఆయనను ప్రత్యే
కంగా వుంచితేగాని క్రిమేణా తాలూకాకు భాగస్వామిని అని వాటా తనకు రావలె
రగలడని నీలాద్రిరాయనింగారికి వ్యవహారమును గురించి నమ్మకం తప్పించి ఆయన
దాం ధాతఖానం అగపడుస్తూ వచ్చినందున నీలాద్రిరాయనింగారు తొలిగించి
చినవచ్చి పుకోటలో ప్రవేశించి తాలూకా వగరసత్తువ వంటుకోవలెను
స్త్రంచేసి రం. పంపిస్తూనస్తే పెదమహీపతిరాయనింగారు మాకు

తాలూకా దఖలు నిమిత్తం లేదని చెప్పిరి. స్థళంలోవున్న పంటర్లు వెలమదొరలు కొందరు పెదమహీపతిరాయనింగారితట్టు అయినారు. చిత్రాడ రావుపాపయ్య సూరయ్యగారున్నూ నీలాద్రిరాయనింగారిపట్టు అయివుండిరి. యీప్రకారముగా వుభయపక్షములు గావున్న సరదార్లున్ను మధ్యేమధ్య తారసమైనప్పుడు యుద్ధము చేసి తిరిగి వాళ్లిలిపోతూవుండేవారు. యీప్రకారముగా అయిదు ఆరునెలలు జరిగినది. అంతట నీలాద్రిరాయనింగారికిన్ని వారితాలూకు జనానికున్నూ రసదు లేకవున్న యిబ్బందిచాతను వీరిదగ్గిరవుండే సరదార్లు రావుపాపయ్యగారూ సూరయ్యగారు వుభయులు యిన్నూటమందిని వెంటబెట్టుకొనివెళ్ళి పిఠాపురంతాలూకాలో కొన్ని గ్రామములున్నూ బందెపట్లుగాచరాచోరా పట్టిదోచి భోజనసామగ్రి తెచ్చి దోమాడదగ్గెర దాచిపెట్టి అక్కడే తెట్లు కాపుచేసుకొని వుండగా యీసరదార్లను వుభయులను కొట్టివేస్తే నీలాద్రిరాయనింగారికి శానాబలం తీసిపోతున్నదని చింతపట్ల రామారాయనింగారు బోధించ ఆమాటలు విశ్వసించి పెదమహీపతిరాయనింగారున్నూ ఆరునూర్లమందిన్ని మందుగుండుసరంజాముతోకూడా దోచుకోవడానకు వెళ్లి దోమాడతెట్లమీద లడాయిశాయిగా రావు పాపయ్యగారూ సూరయ్యగారున్నూ వుభయులు యుద్ధభూమిని వుండగా యిద్దరికి తుపాకీగుండ్లు తగిలి పడిరి. అంతట ఆయిద్దరినీ పట్టుకొని చింతపట్ల రామారాయనింగారు వుభయులు తిరిగి పిఠాపురం ప్రవేశించినారు. అంతట నీలాద్రిరాయనింగారు తమతోకూడావున్న జనాన్ని వెంటపెట్టుకొని జూపల్లివారి సమస్థానంలో రాఘవపురమునకు వెళిపోయినారు. అప్పట్లు రెండుసంవత్సరములు రాజ్యంచేసి పెదమహీపతిరాయనింగారు AD 1765 పార్థివ సం॥రంలో ఫాల్గుణమాసమందు దేహం చాలించినారు. తరువాత నీలాద్రిరాయనింగారు రాఘవపురంనుంచి వచ్చి వత్సవాయి జగ్గరాజుగారిని కలుసుకొని అక్కడనుంచి వచ్చి తాలూకాలో ప్రవేశించి పిఠాపురంలో వుండి రాజ్యం చేస్తూవుండిరి. యీనీలాద్రిరాయనింగారికి పెదవెంకట్రావు, యెర్రవెంకట్రావు, బుచ్చివెంకట్రావు, ముద్దువెంకట్రావు అని నలుగురు కొమాళ్లు కలిగిరి. నీలాద్రిరాయనింగారి తర్వాతను పెదవెంకట్రాయనింగారు తాలూకా ధొరతనంచేసినారు. యీయనకు కుమారవెంకట్రావుఅని కుమారుడు కలిగెను. పెదవెంకట్రాయనింగారు పిఠాపురంతాలూకా ధొరతనం చేస్తూయుండగా యీయనతమ్ములైన ముద్దువెంకట్రాయనింగారు తమకు ధొరతనము కావలెనని కుట్రచేసి చందూరి మిరాసిదారులైన

అనసూరాల ముంగయ్యను వకాలత్తు నియమించి బందరు వెళ్లుమని అంపించగా ఆ వెంకయ్య పుత్రులు నేలకారులో వెళ్లియుండగా బుచ్చివెంకటాద్రియనిగారి తరపున వకీలు పండాప్రిమిరాని దాయుడైన అనసూరాల హనుమంతున్నూ ఫత్తిఅల్లిజమీదారున్నూ బుచ్చివెంకటాద్రియనింగారి శలవు ప్రకారం నూటయాభైమంది తోడను వెళ్లి ముంగయ్యను పట్టుకొని తీసుకుని వచ్చినంతట ఆయనను సర్పవరం శ్రీభావనారాయణస్వామి దేవాలయములో యదట వుంచి బుచ్చివెంకటాద్రియనింగారు ముంగయ్యను నిండా అవమానం చేయించినారు. పెదవెంకటాద్రియనంగారి కొమారులైన కొమార వెంకటాద్రియనింగారు స్థళము విడిపించి పోయివుండి బుచ్చివెంకటాద్రియనింగారి తదనంతరమందు తిరిగివచ్చి తాలూకాకు దఖలుదార్లు అయి పిఠాపురంలో వుండి ధొరతనం చేసినారు. యీయన పిఠాపురంలో శ్రీకుంతీమాధవస్వామి దేవాలయముకు ముఖమంటపము ప్రాకారము చేదానున్నూ కట్టించి శ్రీస్వామికి ఆభరణములున్నూ చేయించి చూడిగుదత్త అంమ్మవారు విగ్రహం నూతనముగా పోయించినారు. శ్రీస్వామికి భోగానుకు నవఖండ్రవాడ గ్రామం నడచేట్టు పూర్వపద్ధతి విచారణచేసి జాకీశలువ యిచ్చినారు. తాలూకా లోటుఅయినందున మహారాజశ్రీ హానరబిల్ కుంఫిణీవారు బందరు రమ్మని హుకుం పరమాయించగా పిఠాపురంనుంచి తర్లి కుంఫిణీసైన్యముతోకూడా నల్లచెర్వుపర్యంతము వెళ్లి అక్కడనుంచి కుంఫిణీవారిని చిత్తవృత్తి యేలాగువుంటునో అని వెరచి కొమారమహీపతిరాయనింగారున్నూ ఆయనవద్ద దివాను ఆపనత్స వెంకటాద్రియుడున్నూ ధొరగారికి మేనమామ చింతపల్లి మాధవరాయనింగారున్నూ మన్యంలో పాలవంచకు తేచివెళ్లి అక్కడ దేహం చాలించి కొమార మహీపతి రాయనింగారున్నూ దివాను వెంకటాద్రియుడున్నూ స్వర్గస్థులు అయినారు. చింతపల్లి మానవరాయనింగారు తిరిగి స్థళంలోకి వచ్చి చేరినారు. A D 1794 యీవల ఆనందసంవత్సరం లగాయతు బుచ్చివెంకటాద్రియనింగారు కొమార్లయిన వెంకటనీలాద్రిరాయనింగారు ధొరతనం చేస్తూవున్నారు. వీరికి పుత్రసంతతి లేనందువలను చిత్రాడ రావు వెంకయ్యగారి కుమారుణ్ని పెంచుకొని బుచ్చివెంకటాద్రియనింగారి పేరు పెట్టినారు.

—• సర్పవరం •—

నీలాద్రిరాయనింగారికి పెదవెంకటాద్రి, జగ్గవెంకటాద్రి, బుచ్చివెంకటాద్రి, సుబ్బవెంకటాద్రి నలుగురు కుమాళ్ళు. అందు పెదవెంకటాద్రియనింగారు, ఆ సంవత్సరం సంస్థానం ధోరతనంచేసి బందరు జమాబందీనిమిత్తము వెళ్ళి రాజమహేంద్రవరములో మనూవక సంకటముచాత పిఠాపురంవచ్చి దేహం చాలించినారు. A D 1772 తరువాత నందనసంవత్సరంలోను పిఠాపురంతాలూకాకు పెదవెంకటాద్రియనింగారి ఆయా లులో జామీనుదారులయిన వత్సవాయవారు పిఠాపురంతాలూకా జప్తి చేసుకున్నారు. గనుక A D 1775 మన్మథసంవత్సరము పర్యంతము తాలూకా మజాకూరు వత్సవాయ వారు నూకిబత్తున వ్యవహారం జరిగినది. వత్సవాయ తిమ్మరాజు గారి కొరకున వత్సవాయ తిరుపతిరాజు గారు వ్యవహరిస్తూ యుండిరి. గనుక యీ వ్యవహారంగాంచుమన్నా వారి మారిబత్తుగానే జరుగుతూ వుండేది. A D 1775 మన్మథసంవత్సరం ఆఖరున పెదవెంకటాద్రియనింగారు బందరువెళ్ళి తాలూకా తమస్వాధీనం చేసుకొనివచ్చి A D 1786 పరాభవసంవత్సరము పర్యంతము దొరతనం చేసినారు.

తరువాత 1787 ప్లవంగ సంవత్సరం లగాయతు పెదవెంకటాద్రియనింగారికొమాళ్ళు కొమార వెంకటాద్రియనింగారు పిఠాపురంతాలూకా ధోరతనంచేస్తూవుండగా కుంఫిణీవారికి పిఠాపురంతాలూకానుగురించి పైకం బాకీఅయినందు అందునగురించి బందరు కంపెనీ కుంఫిణీ వారు శలవుఅయినంతలో హుకుం అలక్ష్యముచేసి దివానుఅయిన రావు వెంకటాద్రియనింగారికి దొరగారికి మేనమామఅయిన చింతపట్ల మానవరాయనింగార్ని వెంటబెట్టుకుని రత్నగిరిమార్గాన పాలించుటకు పరారిఅయి లేచివెళ్ళి దొరగారున్నా ఆ రావు వెంకటాద్రియనింగారున్నా వుభయులును అక్కడనే కాలము అయిరి. చింతపట్ల మానవరాయనింగారు తిరిగి వచ్చి వారికాపురస్థలమైన కడియంలో ప్రవేశం అయినారు.

A D 1794 ఆనందసంవత్సరం లగాయితు బుచ్చివెంకటాద్రియనింగారి కొమార్తె అయిన వెంకటనీలాద్రిరాయనింగారు పిఠాపురంతాలూకా ధోరతనం చేస్తూయున్నారు.

23—1

సామర్లకోట కైఫీయతు.

—♦ జల్లూరు. ♦—

పెదమహీపతిరాయనింగారు యిరువై సంవత్సరములు ధోరతనము చేసినారు. యీయనకు సంతులేదు. వీరిజ్ఞాతి నీలాద్రిరాయనింగారు పన్నెండు సంవత్సరములు ధోరతనము చేసినారు. తరువాతను యీయ్యనకు నలుగురు కుమాళ్లు. పెదవెంకటాద్రివు, యెర్రవెంకటాద్రివు, బుచ్చివెంకటాద్రివు, ముద్దువెంకటాద్రివు నలుగురు. అందులో పెదవెంకటాద్రియనింగారు వికృతి సం॥రము లగాయతు నందన సం॥రమువరకు ధోరతనము చేసి మశూచికమువచ్చి దేహం చాలించినారు. తరువాత తాలూకాకు జమీందారులు అయిన వత్సవాయ తిమ్మరాజుగారు తాలూకా అనూంతం చేసుకొనిరి. A D 1774 జయసం॥రంవరకు జప్తీ కనుక వత్సవాయివారి అమలు మన్మథ సం॥రములోను బుచ్చివెంకటాద్రియనింగారు జప్తీ వదలించి తాలూకా స్వాధీనం చేసుకొని మన్మథ సం॥రం లగాయతు ధోరతనము చేసినారు.

1787 A D ప్లవంగసం॥రం లగాయతు పెదవెంకటాద్రియనింగారికొమాళ్లు కొమార వెంకటాద్రియనింగారు ధోరతనంచేసి కుంఫిణివారికి పైకం బాకీఅయి చింతపట్ల మాధవరాయని కోటనుంచి మోవాపగిరికి పాలవంశ్య లేచివెళ్లి అక్కడ దేహం చాలించినారు. A D 1793 ప్రమాదీచ సం॥రమువరకు ధోరతనం జరిగినది. A D 1794 ఆనంద సం॥రమునుండి యీవల బుచ్చివెంకటాద్రియనింగారి కొమాళ్లు వెంకటనీలాద్రిరాయనింగారు ధోరతనం A D 1814 భావసంవత్సర ఆషాఢ శు ౧౦ వరకు జరుగుతూవున్నది. యీజల్లూరు గ్రామాన పూర్వమునవుండే యీశ్వర దేవాలయం విప్పించి పెద్దాపురం, పిఠాపురం, చామర్లకోట, కోటమీద పోట్లాడడానికి దమదమాలు తయారు చేయించడానికై రాయి తోలించుకు పోయినారు.

ఆంధ్రసారస్వతనికేతనము.

పెద్దాపురసంస్థానచరిత్రము	0	10	0
శ్రీదేవి	0	10	0
కళాసుందరి	0	10	0
లలితకుమారి	0	10	0
శేషధర్మము (కృత్యాది)	0	4	0

యీకార్యస్థానమున దొరకును.

వలయువారు.

మేనేజరు. ఆంధ్రసారస్వతనికేతనము.

రాజమహేంద్రవరము, అని వ్రాయవలెను.